# ఎయిడెడ్ టీచర్ల ప్రమోషన్లు రేషనలైజేషన్ ప్రక్రియల నియమనిబంధనలు

***G.O. 39, 40*ల ద్వారా ఎయిడెడ్ విద్యా సంస్థలలో ప్రమోషన్లకు, రేషనలైజేషన్ ప్రక్రియకు వీలు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వీటిలో మొదటిది ఎయిడెడ్ విద్యా సంస్థల చట్టంలో మార్పులు కాగా, రెండవది ఎయిడెడ్ టీచర్ల ప్రమోషన్లు, రేషనలైజేషన్‌కు సంబంధించినది. వివిధ సందర్భాలలో కోర్టులు ఇచ్చిన తీర్పులు, విద్యాహక్కు చట్టంలోని అంశాలను పరిగణనలోనికి తీసుకొని ఈ నియమ నిబంధనలను రూపొందించినట్లుగా ప్రభుత్వం చెబుతున్నది.**

## రేషనలైజేషనుకు సంబంధించిన నియమాలు / మార్గదర్శకాలు:

1. ప్రస్తుత రేషనలైజేషన్ వలన ప్రయివేటు ఎయిడెడ్ పాఠశాలలో గ్రాంటు-యిన్-ఎయిడ్‌కు అడ్మిట్ అయిన పోస్టుల సంఖ్యలో పెరుగుదల ఉండరాదు.

2. ప్రస్తుత రేషనలైజేషన్‌లో ఒక పాఠశాల నుండి వేరొక పాఠశాలకు పోస్టులు తరలించరాదు. అదనంగా ఉన్న ఉపాధ్యాయులను జిల్లాలోని సమాన సంఖ్యలో అందుబాటులోను మరియు ఖాళీగా యున్న మంజూరయిన ఎయిడ్ పోస్టులు (Sanctioned Aided Posts - SAP) కలిగిన అవసరమైన పాఠశాలలకు మాత్రమే బదిలీ చేయాలి.

3. ప్రస్తుత రేషనలైజేషన్ పరిధి మరియు ఉపయోగము అర్హత కలిగిన ఉపాధ్యాయులకు జిల్లాలోని వారి యూనిట్‌లో సీనియారిటీ ననుసరించి వారి యాజమాన్యం ద్వారా ప్రమోషన్లు కల్పించుటకు మరియు క్రింది పేరా (5)లో వివరించిన MATPP ప్రకారము ఒక పాఠశాలలో ఎయిడెడ్ పోస్టులలో సర్‌ప్లస్‌గా పనిచేస్తున్న ఉపాధ్యాయులను అవసరమును బట్టి వేరొక పాఠశాలకు రూలు (8) ప్రకారము వారి యాజమాన్యము ద్వారా జిల్లాస్థాయి కమిటీచే బదిలీ చేయుట కొఱకు మాత్రమే పరిమితం చేయబడ్డది.

4. జిల్లా విద్యాశాఖాధికారులు 2011-12, 2012-13 DISE ఆధారంగా గడచిన 2 సంవత్సరాలలో పాఠశాలలో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంటును పరిగణనలోకి తీసుకొని Annexure-I లో సూచించిన విధంగా ప్రతీ ప్రయివేటు ఎయిడెడ్ పాఠశాలలోను ఉండవలసిన ఉపాధ్యాయుల సంఖ్యను నిర్ధారించాలి. అది ఆ పాఠశాలకు కావలసిన ఉపాధ్యాయుల సంఖ్య అవుతుంది.

5. ఇప్పుడు రేషనలైజేషన్ పేరా (4)లో లెక్కించిన ఉపాధ్యాయుల అవసరత, ఆ పాఠశాలలో మంజూరైన ఉపాధ్యాయుల పోస్టుల (SAP)కు పరిమితం చేయబడుతుంది. దీనిని ఆ పాఠశాలకు "అనుమతించిన గరిష్ఠ ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులు (MATPP - Maximum Aided Teacher Posts Permitted" గా పరిగణిస్తారు. ఇది రేషనలైజేషన్ నిబంధనల ప్రకారం ఆ పాఠశాలలో కేటగిరివారీగా గ్రాంట్-యిన్-ఎయిడ్‌కు అడ్మిట్ చేయబడిన పోస్టుల సంఖ్యకు మాత్రమే పరిమితమవుతుంది. అంటే ప్రతీ కేటగిరిలో పోస్టుల సంఖ్య MATPP విధానంలో SAP కంటే తక్కువగాను లేదా దాదాపు సమానంగాను ఉంటుంది.

6. ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలో రేషనలైజేషన్ Annexure-I లోని నిబంధనల ననుసరించి కేటగిరి వారీగా జరుపవలసి వుంటుంది (ప్రధానోపాధ్యాయులు, స్కూలు అసిస్టెంట్లు (గణితం, సైన్సు, సాంఘికం, మొదటి లాంగ్వేజి, 2వ లాంగ్వేజి, ఫిజికల్ ఎడ్యుకేషన్), SGT, PET, భాషా పండితులు, (క్రాఫ్టు / డ్రాయింగ్ / మ్యూజిక్ మొదలగు సబ్జెక్టు వారీగా).

Contd...2

7. ఒక పాఠశాలలో అదనంగా యున్న ఉపాధ్యాయుని బదిలీ చేయాలంటే క్రింద ఇవ్వబడిన మార్గదర్శకాల ప్రకారం రేషనలైజేషన్‌కు గురైన పాఠశాలలో అంగీకరించిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది నుండి ముందుగా ఆప్షన్ తీసుకోవాలి. లేకపోతే, ఆ పాఠశాలలో ఆ కేటగిరీకి సంబంధించిన పోస్టులో పని చేస్తున్న జూనియర్ ఉపాధ్యాయుడిని మాత్రమే బదిలీ చేయాలి.

ఒకవేళ ఒక కేటగిరి పోస్టు 2 లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టులు కవర్ చేస్తూంటే (ఉదాహరణకు SA (సైన్సు), SA (మ్యాథ్స్ / సైన్సు) ఆ సబ్జెక్టులో జూనియర్ మోస్ట్ అయిన ఉపాధ్యాయుని సర్‌ప్లస్‌గా గుర్తించాలి. (Annexure-IV చూడండి).

8. ఈ క్రింది కేటగిరి ఉపాధ్యాయులు ఒక పాఠశాలలో రేషనలైజేషన్ చేయుటకు సర్‌ప్లస్ టీచర్లుగా గుర్తించబడతారు.

(1) సక్రమంగా లేని పాఠశాలల్లోని ఉపాధ్యాయులు.

సక్రమంగా లేని పాఠశాలలు అంటే...

(1) 1 నుండి 5 తరగతులలో 30 లోపు ఎన్‌రోల్‌మెంటు ఉన్న పాఠశాలలు.

(2) 6, 7 తరగతులలో 30 లోపు ఎన్‌రోల్‌మెంటు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలు (ప్రాథమికోన్నత స్థాయికి మాత్రమే.)

(3) 6 నుండి 10 తరగతులలో 75 లోపు ఎన్‌రోల్‌మెంటు ఉన్న ఉన్నత పాఠశాలలు.

(4) 1 నుండి 5 తరగతులలో 30 లోపు ఎన్‌రోల్‌మెంటు ఉన్న ఉన్నత పాఠశాలలు (ప్రాథమిక స్థాయి వరకు మాత్రమే).

(2) ప్రతీ కేటగిరిలోను "WT - MATPP = +Ve" అను సూత్ర ప్రకారము MATPP కంటే అదనముగా గుర్తించ బడిన అందరు ఎయిడెడ్ ఉపాధ్యాయులు.

| | | | |
|---|---|---|---|
| ఇక్కడ ... | MATPP | = | Maximum Aided Teacher Posts permitted |
| | WT | = | Working Teachers |
| | +Ve | = | Surplus Teachers |

అంటే ఒక కేటగిరి పోస్టులో MATPP కంటే పని చేస్తున్న ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉంటే సర్‌ప్లస్ అవుతుంది.

(3) ఇదివరకే మూసివేయబడిన పాఠశాలలు మరియు "సున్న" ఎన్‌రోల్‌మెంటు కలిగిన పాఠశాలలు ఏమైనా ఉన్నట్లయితే అదే పాఠశాల నుండి గాని (లేదా) వేరొక పాఠశాల నుండి గాని జీతభత్యములు పొందుతున్న సదరు పాఠశాలలోని అందరు ఉపాధ్యాయులు.

9. రేషనలైజేషన్ ప్రక్రియ 2 స్టేజీలలో జరపాలి. స్టేజి–1లో ప్రాథమికంగా అర్హత కలిగిన ఉపాధ్యాయులను MATPP ప్రకారం స్కూలు అసిస్టెంట్ల నుండి ప్రధానోపాధ్యాయ కేడర్‌కు, తర్వాత SGT ల నుండి స్కూలు అసిస్టెంటు కేడర్‌కు జిల్లా పరిధి మరియు యూనిట్ పరిధులలో యాజమాన్యం ద్వారా ప్రమోషన్లు ఇవ్వాలి. ఆ తర్వాత ప్రమోషన్లు మరియు సర్‌ప్లస్ టీచర్ల బదిలీల కొఱకు నియమించబడిన కమిటీ ఆమోదముతో సర్‌ప్లస్‌గా గుర్తించిన ఉపాధ్యాయులను అదే యాజమాన్యం క్రింద పనిచేసే వేరొక అవసరమైన పాఠశాలకు యాజమాన్యం ద్వారా బదిలీ చేయాలి.

Contd...3

10. స్టేజి-1 పూర్తయిన తర్వాత స్టేజి-2 ప్రక్రియ ప్రారంభించాలి.

(a) స్టేజి-2 లో సర్‌ప్లస్‌గా యున్న టీచర్లను సర్‌ప్లస్ టీచర్ల బదిలీ కొఱకు నియమించబడిన కమిటీ ఒక మేనేజిమెంటు నుండి వేరొక మేనేజిమెంట్‌లో అవసరమైన పాఠశాలలకు ప్రతీ కేటగిరీలోను సంబంధిత DEOచే తయారు చేయబడ్డ సీనియార్టీ జాబితా ఆధారంగా బదిలీ చేస్తుంది.

(b) ఇతర నిబంధనలు, మార్గదర్శకాలు అనుసరించి రైషనలైజేషన్ చేసే స్టేజి-2 కమిటీ మొదటి రౌండ్ కౌన్సిలింగ్‌లో Annexure-II నిర్దేశించిన విధంగా ప్రతీ పాఠశాలలో కనీస ఉపాధ్యాయ సిబ్బంది ఉండే విధంగా ఎక్సర్‌సైజ్ చేస్తుంది.

- మొదటి రౌండ్ కౌన్సిలింగ్‌లో జిల్లా విద్యాశాఖాధికారిచే తయారు చేయబడ్డ సీనియార్టీ లిస్ట్‌లోని సర్‌ప్లస్ టీచర్లు, ఏదైనా ఒక పాఠశాలలోని ఖాళీలను ఎవరూ కోరుకోనట్లయితే, సీనియార్టీ లిస్ట్‌లో అందుబాటులో వున్న చివరి అభ్యర్థిని ఆ పాఠశాలకు కేటాయిస్తారు. ఈ చర్య మొదటి రౌండ్ పూర్తయినట్లుగా సూచిస్తుంది.
- రెండవ రౌండ్‌లో కేటగిరీ వారిగా మిగిలిన సర్‌ప్లస్ టీచర్లను అవసరమైన పాఠశాలలకు కౌన్సిలింగ్ జరుపుతారు. ప్రతీ సర్‌ప్లస్ టీచరు నోటిఫై చేయబడిన ఖాళీలను తప్పనిసరిగా కోరుకోవాల్సి వుంటుంది. కౌన్సిలింగ్ జరిపే క్రమం SA (గణితం, బయోలాజికల్ సైన్సు, ఫిజికల్ సైన్సు, సోషల్ స్టడీస్, ఇంగ్లీషు, ఫస్ట్‌లాంగ్వేజి, సెకండ్ లాంగ్వేజి, ఫిజికల్ ఎడ్యుకేషన్), SGT, భాషా పండితులు, PET, క్రాఫ్టు వారీగా ఉండాలి.

11. ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇచ్చునపుడు, MATPP ప్రకారం సర్‌ప్లస్ టీచర్లను అవసరమైన పాఠశాలలకు బదిలీ చేయునపుడు Annexure-I లో పాఠశాలకు నిర్దేశించిన స్టాఫ్‌ప్యాట్రన్‌కు సంబంధించిన ఫుట్‌నోట్ సూచనలు తప్పనిసరిగా పాటించాలి. ఒక మీడియంకు సంబంధించిన పాఠశాలలో నాన్ లాంగ్వేజీ సబ్జెక్టులు బోధించే స్కూలు అసిస్టెంట్లు ఆ మీడియంలో 10వ తరగతి పైస్థాయి తరగతులు చదివి వుండాలి.

12. గవర్నమెంటు మెమో నెం.12080, తేదీ 20-10-2004 మరియు మెమో నెం. 8544, తేది 14-11-2005 ల ద్వారా ఎయిడెడ్ పాఠశాలలో నియామకాలు, ప్రమోషన్లపై విధించిన నిషేధాన్ని MATPP అవసరతను బట్టి ప్రమోషన్లు మరియు సర్‌ప్లస్ టీచర్ల బదిలీ వరకు పరిమితంగా తొలగించడమైనది.

13. రేషనలైజేషన్ ఫలితంగా ఒక పాఠశాలలో సర్‌ప్లస్‌గా గుర్తించిన పోస్టు దానిలో పనిచేసే ఉద్యోగిని వేరొక పాఠశాలకు బదిలీ చేసిన నాటి నుండి రద్దు చేయబడుతుంది.

## రేషనలైజేషన్ జరుపవలసిన విధానము :

ఈ క్రింది క్రమ పద్ధతిలో రేషనలైజేషన్ ప్రక్రియ సాగించాల్సి వుంటుంది.

(1) Annexure-V లో నిర్దేశించిన విధంగా జిల్లా విద్యాశాఖాధికారి ప్రతీ ఎయిడెడ్ పాఠశాలకు Annexure-I లో నిబంధనల ననుసరించి MATPP ఫిక్స్ చేయాలి.

(2) Intra-Management Promotions:
MATPP ఆధారంగా యాజమాన్యం అమలులో నున్న నిబంధనల ననుసరించి జిల్లాలోని తమ యూనిట్లలోని పాఠశాలల్లో అంతర్గత ప్రమోషన్లు అమలు జరపాలి. ఉపాధ్యాయులకు G.O.Ms. No. 4, తేది 9-1-2012లో నిర్దేశించిన విధంగా ఉపాధ్యాయుల విద్యార్హతలు (టెట్ ఉత్తీర్ణత, వయసు నిబంధనలు మినహా) ఉండాలి. నాన్-టీచింగ్ సిబ్బందికి ప్రస్తుతం అమలులో వున్న విధానమే వర్తిస్తుంది.

Contd...4

(3) Intra Management Transfers:
మంజూరై, ఖాళీగా యున్న పాఠశాలలోని ఎయిడెడ్ పోస్టులను సర్ప్లస్‌గా గుర్తించిన ఉపాధ్యాయులతో జిల్లాలో అదే యాజమాన్యం పరిధిలోని యూనిట్లలో ఉన్న పాఠశాలలకు అంతర్గత బదిలీలు యాజమాన్యం చేపట్టాలి.

(4) తరువాత MATPP ప్రకారం సర్ప్లస్‌గా గుర్తించిన ఉపాధ్యాయులను రేషనలైజేషన్ కమిటీ ఒక యాజమాన్యం లోని పాఠశాలల నుండి వేరొక యాజమాన్యంలోని పాఠశాలలకు అవసరతను బట్టి బదిలీ చేస్తుంది.

## రేషనలైజేషన్ ప్రక్రియ కొరకు కమిటీల స్థాపన:

★ **స్టేజి-1 రేషనలైజేషన్:** అంతర్గత ప్రమోషన్లు, బదిలీలు సంబంధిత మేనేజిమెంట్లు జరుపుకునేందుకు అనుమతినిచ్చే కమిటీలో ప్రాంతీయ విద్యాసంచాలకులు (RJDSE) ఛైర్మన్‌గారు, సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి మెంబర్ కన్వీనర్‌గాను వ్యవహరిస్తారు. డైరెక్టర్ ఆఫ్ స్కూలు ఎడ్యుకేషన్‌చే నియమించబడ్డ IASE / CTE / DIET ప్రిన్సిపాల్, సంబంధిత ఉపవిద్యాశాఖాధికారి, పాఠశాల కరస్పాండెంట్ (లేదా) మేనేజిమెంట్ ఛైర్మన్ లేదా ప్రెసిడెంట్‌చే నామినేట్ చేయబడిన ప్రతినిధి (లేదా) స్పెషల్ ఆఫీసరు మెంబర్లుగా ఉంటారు.

**స్టేజి-2 రేషనలైజేషన్ (Inter-Management Transfers):**

జిల్లా మేజిస్ట్రేటు మరియు కలెక్టరు ఛైర్మన్‌గాను, జిల్లా విద్యాశాఖాధికారి మెంబర్ కన్వీనర్‌గాను వ్యవహరిస్తారు. డైరెక్టర్ ఆఫ్ స్కూలు ఎడ్యుకేషన్‌చే నియమించబడ్డ IASE / CTE / DIET ప్రిన్సిపాల్, సంబంధిత ఉపవిద్యాశాఖాధికారి, పాఠశాల కరస్పాండెంట్ (లేదా) మేనేజిమెంట్ ఛైర్మన్ లేదా ప్రెసిడెంట్‌చే నామినేట్ చేయబడిన ప్రతినిధి (లేదా) స్పెషల్ ఆఫీసరు మెంబర్లుగా ఉంటారు.

★ **నాన్-టీచింగ్ స్టాఫ్ రేషనలైజేషన్:**

G.O. లోని 8, 9, 10 పేరాలలో పేర్కొనిన విధంగా నాన్-టీచింగ్ స్టాఫ్ ప్రమోషన్లు, సర్ప్లస్‌గా గుర్తించబడిన సిబ్బంది బదిలీలు Annexure - IV లో పేర్కొనిన నిబంధనల కనుగుణంగా జరపాలి.

www.wgmts.com sms alerts : type as FOLLOW<space>WGMTS send to 53000